

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం
2 జూన్ 2024
పేజీలు 8

ప్రకాశం
బాపట్ల


# టిడిపి టాప్‌గేర్



## ఎగ్జిట్, పోస్ట్ పోల్ సర్వేలలో టిడిపి, జనసేన, బిజెపి విజయకేతనం

## ఉమ్మడి ప్రకాశంలో 10 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోబోతున్న కూటమి

## ఒకచోట పోటాపోటీ - ఒక అసెంబ్లీకు పరిమితమైన వైకాపా

## 2019 ఫలితాలు రివర్స్ అంటున్న ఎగ్జిట్ పోల్స్ - ఒంగోలు పార్లమెంట్ టిడిపిదే

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఎగ్జిట్ పోల్స్‌లో టాప్ గేర్‌లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి దూసుకెళుతుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి సంస్థలు కేంద్రంలో ఎన్‌డిఏ, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశాలు అధికంగా ఉన్నాయని ఎగ్జిట్ పోల్స్ ద్వారా ప్రకటిస్తున్నాయి. ఇదే సమయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 10 స్థానాలను కచ్చితంగా టిడిపి కైవసం చేసుకోబోతుండగా ఒక స్థానంలో గట్టిపోటీతో పాటు వైకాపాకు ఒక స్థానం లభిస్తుందని సర్వేసంస్థలు, సెఫాలజిస్టులు అంటున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ఏడు దశల పోలింగ్ ముగియడంతో దేశ వ్యాప్తంగా వివిధ సర్వే సంస్థలు పోస్ట్ పోల్‌తో పాటు, ఎగ్జిట్ పోల్‌ను విడుదల చేశాయి. జాతీయ స్థాయిలో ఎన్‌డిఏ కూటమి 18 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించబోతుందని తమ సర్వేలతో తేటతెల్లం చేశాయి. ఎన్‌డిఏ కూటమికి 350కి పైగా స్థానాలలో విజయాన్ని కైవసం చేసుకుంటుందని ప్రకటించాయి. ఇదే సమయంలో ఇండియా కూటమి 150 నుంచి 190 స్థానాలకు పరిమితమవుతుందని సర్వే సంస్థలు వెల్లడిస్తున్నాయి.

### ప్రకాశంలో టాప్ గేర్‌లో టిడిపి

సార్వత్రిక ఎన్నికల ఏడో దశ పోలింగ్ ముగియగానే జాతీయ, రాష్ట్ర స్థాయిలో సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేశాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో 120 నుంచి 141 స్థానాలలో కూటమి విజయకేతనం ఎగురవేస్తుందని వైకాపా 60 స్థానాలకు లోపే పరిమితమవుతుందని సర్వేలు కనిపిస్తున్నాయి. ఇదే తరుణంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో 10 అసెంబ్లీ సీట్లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందనున్నట్లు సర్వేలు ప్రకటించాయి. రెండు స్థానాలలో ఒక చోట గట్టి పోటీ ఉంటుందని ఒక అసెంబ్లీ మాత్రమే వైకాపా కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. 2019 ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 స్థానాలకు గాను టిడిపి 4 కైవసం చేసుకోగా వైకాపా 8 చోట్ల విజయం సాధించింది. ప్రస్తుతం పరిస్థితి మారడంతో పాటు టిడిపి ఉమ్మడి ప్రకాశంలో ఘన విజయం వైపుగా దూసుకొని వెళుతుంది. ఇక ఒంగోలు పార్లమెంట్ స్థానం విషయంలో టిడిపి ఆ స్థానాన్ని కైవసం చేసుకోబోతుంది. 2019 ఎన్నికల్లో వైకాపా అధిక సీట్లు గెలుస్తుందని ప్రకటించిన సర్వే సంస్థలు అన్ని 2024 ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని ప్రకటించాయి.



## బాలినేని, ప్రణీత్‌రెడ్డి, కావ్యరెడ్డిలపై

# రౌడీషీట్ తెరవాలి

### వైసిపి గంజాయి బ్యాచ్‌ను వదిలేసిన పోలీసులు
### ఆధారాలతో ఎస్పీకి అందజేసినా బాలినేనిపై చర్యలు శూన్యం
### వైసీపికి కోవర్టులుగా వ్యవహించిన పోలీసులు
### 62 మందిపై టిడిపి నేతలపై రౌడీషీట్ దారుణం
### కేసులకు ఎవరూ భయపడొద్దు, న్యాయపోరాటం చేద్దాం
### రాష్ట్రంలో ఎన్డీయే కూటమి విజయం పక్కా
### అఖండ మెజార్టీతో ఒంగోలులో గెలుపు ఖాయం
### ఉమ్మడి ప్రకాశంలో ఎక్కువ సీట్లు కూటమికే
### మీడియాతో కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రిమ్స్‌లో, పోలింగ్ రోజు అలజడి సృష్టించిన వైసిపి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కుమారుడు ప్రణీత్ రెడ్డి, కోడలు కావ్యరెడ్డిపై రౌడీ షీట్‌లు ఓపెన్ చేయాలని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. 62 మంది టిడిపి శ్రేణులపై రౌడీషీట్ ఓపెన్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిసి పుటేజ్‌లతో సహా రెండు సార్లు ఎస్పీకి అందజేసినప్పటికీ ప్రకాశం పోలీసు శాఖ వైసిపికి కొమ్ము కాయడం సరైన పద్ధతి కాదని

మిగతా 3లో



# కౌంటింగ్‌కు సన్నద్ధం కావాలి

## రైజ్‌లో ఏర్పాట్లను ఎస్పీతో కలిసి పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ శనివారం రైజ్ ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఈ కాలేజీలో ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో వీటికి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్తో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంగణంలోకి ప్రవేసించే అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బంది, అధికారులకు నిర్దిష్టంగా పార్కింగ్ స్థలాలు కేటాయించడంతో పాటు వారికి ఈ విషయాలు తెలియజేసేలా సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని ఎస్పీకి ఆయన చెప్పారు. ప్రాంగణంలో తిరుగకుండా వీరికి కేటాయించిన గదులలోకే వెళ్లేందుకు ప్రత్యేకంగా బ్యారికేడ్లు, సైన్బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములకు వేసిన సీలును, కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేస్తున్న తీరును కూడా కలెక్టర్ పరిశీలించారు. రౌండ్ల వారీగా ఫలితాలకు సంబంధించిన రిపోర్టు తయారుచేసి ఎలక్షన్ కమిషన్‌కు

మిగతా 3లో

జిల్లాలో టిడిపికి పూర్వ వైభవం తెచ్చిన సాంబన్న

వేధింపులను లెక్క చేయక.. ఎదురొడ్డి నిలిచి

ఆర్థిక అష్టదిగ్బంధనం చేసినా... వెనకడుగు వేయక

పారిశ్రామిక రంగంపై ప్రభుత్వ అక్రమదాడులకు అడ్డుగా నిలిచి

26 వేల ఓట్లు తొలగించేందుకు వైకాపా పెద్దల కుట్ర

న్యాయ పోరాటం చేసి ఓటర్లలో మనోధైర్యం నింపిన ఎమ్మెల్యే

అధినేతకు అండగా.. యువ నేతకు సన్నిహితంగా మెలుగుతూ..

ఎమ్మెల్యే ఏలూరిని టార్గెట్ చేసిన వైసిపి పెద్దలు

అధికార పార్టీ ఆగడాలపై అలుపెరగని సాంబన్న పోరు

హ్యాట్రిక్ విజేతగా నిలవనున్న సాంబన్న

## ప్రతిపక్షంలో పార్టీ పగ్గాలు చేపట్టి..

# తెదేపాకు జవసత్వాలు నింపి


పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రతిపక్షంలో పగ్గాలు చేపట్టి జిల్లాలో తెలుగుదేశం పార్టీని బలమైన శక్తిగా పునర్నిర్మించి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సాహసోపేతంగా వ్యవహరించిన తీరు పార్టీ నేతలు శ్రేణుల్లో మనో నిబ్బరాన్ని చాటింది. అధికార వైసీపీ ప్రభుత్వ పెద్దల అరాచకాలు, ఆగడాలకు అదరక బెదరక ముందుకు సాగుతూ పార్టీ పూర్వ వైభవానికి శ్రమించారు. కార్యకర్తలు నాయకులకు నేనున్నానంటూ వెన్నుదన్నుగా నిలిచి పార్టీకి జవసత్వాలు నింపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిపక్ష నేతలను, తెదేపా ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ... వారిని రాజకీయంగా అణగదొక్కేందుకు ఆర్థిక మూలాలను దెబ్బ తీసేలా వ్యవహరిస్తూ అరాచకాలకు అక్రమాలకు తెర లేపారు. తెదేపా శ్రేణులు ఉక్కిరిబిక్కిరి అవుతున్న తరుణంలో, నేతలు సైతం బయటకు రాని సమయంలో ఎమ్మెల్యే ఏలూరి నేనున్నానంటూ పార్టీ పగ్గాలు చేపట్టి బలోపేతమే లక్ష్యంగా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సంస్థాగత కమిటీల నిర్మాణం విజయవంతం చేసి సార్వత్రిక ఎన్నికలే తమ ముందున్న లక్ష్యంగా కదిలించడంలో సఫలీకృతులయ్యారు.

### సాంబన్న సారథ్యంలో... చంద్రన్న తొలిఅడుగు

వైసీపీ ప్రభుత్వంలో

మిగతా 3లో





## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం -ఎస్ శ్రీనివాస్ కుమార్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లో భాగంగా జూన్ నెలలో జిల్లా వ్యాప్త ప్రత్యేక తనిఖీలలో భాగంగా బాపట్ల పట్టణంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో హెూటల్స్, బేకరీలు, మెకానిక్ షాప్ లు వివిధ షాపులలో తనిఖీలు నిర్వహించి, షాపు యజమానులకు బాల కార్మిక వ్యవస్థ, చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు లోపు బాలలను పనిలో పెట్టుకోరాదని,అలా ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారిపై చైల్డ్ లేబర్ ఆక్ట్ ప్రకారం శిక్షలు, జరిమాన విధించడం జరుగుతుందని, భారతదేశాన్ని బాల కార్మిక రహిత దేశంగా నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల లేబర్ ఆఫీసర్ ఆర్. అబ్రహం,చీరాల లేబర్ ఆఫీసర్ రామకృష్ణ ,సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బడుగు కిషోర్, మర్రిపాల నాగరాజు, షాడోస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ రాజా సాల్మన్, ఐసిడిఎస్ పురుషోత్తం వారి సిబ్బంది,సోషల్ వెల్ఫేర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సువర్చలా హనుమత్కాల్యాణం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు సెంటర్ కర్లపాలెం రోడ్డు లో గల శ్రీ పాండు రంగస్వామి దేవాలయంలోని వీరాంజనేయస్వామి వారికి ఉదయం మూలమూర్తికి సింధూరార్చన, విశేష నాగవల్లీదళార్చన, చూతఫలార్చన పూజ అనంతరం అత్యంత వైభవంగా శ్రీ సువర్చలా హనుమత్కాల్యాణం జరిగింది.ఈ దైవ కార్యక్రమాన్ని శ్రీలలితాత్రిపురసుందరీ పీఠం నిర్వాహ కులు నెమలికంటి హనుమంతరావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మేడూరి వెంకట అప్పలా చార్యులు, రొంపిచర్ల కేశవాచార్యులు నిర్వహించారు. కొల్లిపర వెంకట శివ వరప్రసాద్, పంగులూరి కౌండిన్య, గూడూరు. సాయి వెంకట్, విన్నకోట సురేష్,వక్కలగడ్డ బాలాజీ,ఏఈ ఉమామహేశ్వరరావు నీరజాదేవి, భక్తులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో మేధస్సు



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు పుస్తకాలు చదవటం వలన మేధో శక్తిని పెంపొందించుకోవచ్చునని గ్రంధ పాల కురాలు విజయకుమారి అన్నారు. దర్శి శాఖ గ్రం థాలయం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న వేసవి భా గంగా శనివారం రోజున విద్యార్థులతో ముందుగా నీతి కథలు చదివించారు. జ్ఞానాన్ని అందించే పుస్తకాలు విద్యార్థుల చేత చదివించి, చదవడం మాకిష్టం కార్యక్ర మం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్యారమ్స్, రన్నింగ్, సైకిల్ ఆటలు పోటీలు నిర్వహించారు. కార్యక్ర మంలో మొత్తం 25 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లమడ వాగు కట్టల ధ్వంసం చేసి నోట్ల కట్టలుగా మార్చుకుంటున్న వారిపై చర్యలేవి: జి.వి. బ్రహ్మాం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నల్లమడ వాగు (నాగరాజు కాలువ ) కట్టలని పెద్దయెత్తున త్రవ్వుకెళ్తున్న సమాచారంతో, నిజానిజాలు తెలుసుకొని, అదికారులకు, ప్రజలకు దీనిపై నివేదిక యివ్వడానికి నల్లమడ రైతుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్, బియస్పి జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు గండూరి వీర బ్రహ్మాం, మానవత ఉపాధ్యకులు గోరంట్ల శాంతారామ్, పౌర సమాఖ్య బాపట్ల అధ్యక్షులు కారుమంచి విజయకుమార్, కార్యదర్శులు కందుల రమణ కుమార్, జి వేంకటేశ్వర్లు సభ్యులుగా నిజ నిర్ధారణ కమిటీ ఏర్పడిందని తెలిపారు. త్రవ్వకాలు జరుతున్న, జరిగిన ప్రాంతాలలో పర్యటించిన సందర్భంగా విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ.నల్లమడ కనుమలలో ఏర్పడిన నీటి ప్రవాహం ఓగేరుగా, నల్లమడ వాగుగా, నాగరాజు కాల్వగా పయనించి బంగాళాఖాతంలో కలుస్తుంది. సాధారణంగానే వర్షాకాలంలో వరదలతో పొలాలను ముంచే వాగు, 1980 కి ముందు చాలా గ్రామాలకు త్రాగునీటి వనరు కూడా, నాగార్జున సాగర్ కుడికాల్వ ఆయకట్టుకి ప్రత్యేక మురుగు కాల్వని ఏర్పాటు చేయకుండా, మురుగునీటినంతటినీ నల్లమడ వాగుకి మళ్ళించడం వలన వరద ముప్పు పెరిగి ఒక దశాబ్దం పైగా చాలా గ్రామాలలో పంటలు నాశనమై రైతులు పూర్తిగా అప్పులలో కూరుకుపోయారని వారు అన్నారు. మాజీ లోకసభ సభ్యులు డాక్టర్ కొల్లా వెంకయ్య ప్రజలను సమీకరించి,చైతన్య పరిచి,నల్లమడ రైతు సంఘం స్థాపించి,దాదాపు 20 సంవత్సరాలకు పైగా అనేక ఉద్యమాలు చేయడం వలన ప్రభుత్వం కొన్ని వందలకోట్ల రూపాయలతో వాగుని వెడల్పు చేయడమే గాక, యిరువైపుల 20 అడుగులకి పైగా వెడల్పుతో కట్టలని పటిష్ఠ పరచడంతో చాలా కాలంగా వరద ముప్పు తగ్గిందని వారు అన్నారు. అయితే కొందరు యీ కట్టల్ని త్రవ్వి మట్టి / ఇసుక దొంగిలించుకుపోతున్నారని, నాగరాజు కాల్వకి కుడి ఎడమల చేపల చెరువులకు కట్టల్ని త్రవ్వేశారు. చివరికి ఇవి కాలిబాటగా మిగిలాయి. దీనికి ప్రభుత్వ శాఖల పర్యవేక్షణ తగ్గటం, కొందరు అధికారుల, రాజకీయనాయకుల ప్రోత్సాహం వలన చాలా పెద్ద ఎత్తున కట్టల్ని నిర్మూలించడం జరిగింది. యింకా జరుగుతున్నది రైతులు, ప్రజాసంఘాలు దీనిపై ఫిర్యాదులిచ్చినా సరియైన చర్యలు తీసుకోలేదు. మొన్న తుఫానుకు కొండపాటూరు, చెరుకూరు, యింకా దిగువున వరద వచ్చింది. అంతకు ముందు సంవత్సరం కట్ట తెగి అప్పికట్ల ప్రాంతంలో పొలాలు మునిగాయని అన్నారు. కొద్దిరో జుల క్రితం తూర్పు పిన్నిబోయిన వారి పాలెం, కప్పల వారి మధ్యలో, కొత్తూరు (వెంకటరంగాపురం) దగ్గరలో దాదాపు 15 అడుగుల ఎత్తు, 1000 అడుగుల పొడవుకు పైగా త్రవ్వేశారు. కొన్ని నెలల క్రితం జిల్లెళ్ళమూడి, మూలపాలెం దగ్గర కట్టలు త్రవ్వుకెళ్ళారు. ప్రభుత్వశాఖల నిర్లక్ష్యం, అలసత్వం వలన యివి కొనసాగుతున్నాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. పడమర పిన్నిబోయినవారిపాలెం, ఆ ప్రక్క గ్రామాలలో కొందరు రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు నివాస స్థలాలుగా అమ్ముకోటానికి, వ్యవసాయ పొలాలలో మెరక కోసం కట్టల్ని విచ్చలవిడిగా, యిష్టారాజ్యంగా త్రవ్వేస్తున్నారు. అందువలన కట్ట ఆరడుగుల వెడల్పు కూడా లేని స్థితికొచ్చింది. యింత పెద్ద ఎత్తున కట్టల్ని త్రవ్వేస్తుంటే, డ్రైనేజి సిబ్బందికి, గ్రామాలలో వున్న రెవెన్యూ సిబ్బందికి తెలియకుండా వుండదని కమిటీ సభ్యులు తెలిపారు. కొత్తూరు (వెంకటరంగాపురం) సంఘటనలో, ప్రక్కపొలం రైతుపైన, ట్రాక్టరు యజమాని పైన మాత్రమే కేసుపెట్టి. త్రవ్వుకెళ్ళిన వ్యక్తికి డ్రైనేజి ఏఈ మిత్రుడవటం వలన వదిలేశారని తెలిసింది. ప్రొక్లైనర్, ట్రాక్టర్ని కూడా జప్తు చేయలేదని వారు అన్నారు.కాలవ కట్టల్ని యిప్పటికైనా పరిరక్షించకపోతే ప్రతి సంవత్సరం యీపరీ వ్రాహక ప్రాంతానికి ముంపు ప్రమాదం పొంచి వుంది. వరదలు వచ్చి కట్టలకి గండి పడితే పూడ్చడానికి తట్టెడు మట్టి కూడా దొరకదు. నష్టపరిహారం కోసం రైతుల ఆందోళనలు జరుగుతాయి. వందల కోట్ల రూపా యలు ప్రతి సంవత్సరం నష్టపరిహారం యివ్వాలని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, సమగ్రంగా విచారణ జరిపి, మెరక మట్టి కూపీలాగి, నేరస్తుల్ని అరెస్టు చేసి, యంత్రాలని జప్తుచేసి, కఠిన శిక్షలు, జరిమానాలు పడేలా చర్యలు తీసుకుంటే తప్ప యివి ఆగవని కమిటీ సభ్యులు తెలిపారు. దీనిపై రెవెన్యూ, డ్రైనేజి అధికారులు తక్షణమే స్పందించి, యిప్పటికైనా కట్టల నిర్మూలనని ఆపాలని, తిరిగి ఆ కట్టల్ని పటిషఠం చేయాలని కోరుతున్నామని నిజని ర్ధారణ కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గుదే రాజా రావు, జమృద్ బాషా, కోట వేంకటేశ్వర రెడ్డి, ఎన్ సూర్య నారాయణ, మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ డిప్లొమా కోర్సలకు నోటిఫికేషన్ విడుదల



దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ విద్యాలయం ద్వారా నిర్వహించే వ్యవసాయ డిప్లొమా కోర్స్‌లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దర్శి వ్యవసాయ స్థానం ప్రిన్సిపాల్, హెడ్ డాక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఈ కోర్స్ దరఖాస్తు చేసుకున్నటకు 10వ తరగతి పాస్ ఆయన వారితోపాటు ఇంటర్ ఫెయిల్ అయిన వారు కూడా దరఖాస్తు చేసుకువచ్చున్నని అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 2023 ఆగస్టు 31 నాటికీ 15 నుండి 22 సంవత్సరాలు మధ్య వయస్సు కల్గి ఉండాలని కోరారు. 2002 ఆగస్టు 31వ తేది నుండి 2009 ఆగస్టు 31వతేది లోపు జన్మించి ఉండాల న్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంగ్లిష్ చదివిన వారికి మున్సిపాలిటీలో చదివిన వారికి 75:25 నిష్పతిలో సీట్లు కేటాయింపు ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆన్‌లైన్‌లో w.w.w angrau.ac.in అనే వెబ్ సైట్‌లో ఈనెల 1 నుండి 20వరకు దరఖా స్తూ చేసువొచ్చన్నారు. ఎవరికి అయిన సందేహాలు ఉంటే వ్యవసాయ పోలిటెక్నిక్, వ్యవసాయా పరిశోధనా స్థానంలో సంప్రదించలిసిందిగా కోరారు.

## గొట్టిపాటి లక్ష్మి విజయం కోసం బీసీ సంఘాలు పూజలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయం కోసం బీసీ సాధికార కమిటీల ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా దర్శి నియోజవర్గం కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి విజయం కోసం మారెళ్ల గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో బీసీ సాధికార కమిటీ నాయకులు చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ టి.లక్ష్మి బాబు, టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజవర్గ కన్వీనర్ పూరిమెట్ల యల్లయ్య, కార్యకర్తలు కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కిష్టాపురం గ్రామము నందు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామాన్ని తనిఖీ చేస్తున్న సందర్భంలో నక్క చిన్న నరసింహులు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నున్న 17 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఏ.బాజిరెడ్డి తెలిపారు.



## మోడల్ స్కూల్లో 7, 8, 9, ఇంటర్ మిగులు సీట్ల భర్తీకి ప్రవేశం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: 2024-25 విద్యా సంవత్సరానికి గాను ముండ్లమూరు మోడల్ స్కూల్లో 7,8,9, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగులు సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ముం డ్లమూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు తెలియజేశారు. ప్రవేశము కొరకు విద్యార్థులు ఈ నెల 11వ తేదీలోపల పాఠశాల నందు అప్లై చేసుకోవాలని అలాగే పాఠశాలలో 13వ తేదీన జరిగే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని కోరారు. ఈ మిగులు సీట్లను రిజర్వేషన్ వారీగా భర్తీ చేయడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని మండలంలోని, జిల్లాలోని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు తెలియజేశారు.

## 300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని జిల్లేపల్లిలో దాడులు నిర్వహిం చి, బెల్లం ఊటను ధ్వంసం చేశామని స్థానిక ఎస్ఇబి సిఐ ఆర్‌యువిఎస్ ప్రసాద్ తెలిపారు. శనివారం గ్రామానికి ఉత్తరం వైపు గల మురుగు కాల్వ కట్టపై నాటు సారాయి తయారీకి ఉపయోగించే 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామ న్నారు. స్థానిక ఎస్ఇబి సిబ్బందితో దాడు లు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్ఇ బి సిబ్బంది గోపికృష్ణ పాల్గొ న్నారు.

## హనుమజ్జయంతి కళ్యాణోత్సవములు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం వ్యవ సాయ కళాశాల సమీపాన వేంచేసి ఉన్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్యాంజనేయ స్వామివారి దేవాలయం నందు హనుమ జయంతి సందర్భంగా సింధూరర్చన, సాముహిక హనుమాన్ చాలీసా పారాయణ, తీర్థ ప్రసాద వినియోగం, ఉష్ణ వాహన సేవ (ఒంటె) కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో పార్టీ పగ్గాలు చేపట్టి.. తెదేపాకు జవసత్వాలు నింపి



**మొదటి పేజీ తరువాయి** దాడులు దౌర్జన్యాలు అరాచకాలపై ప్రజల్లో ఉత్తేజం నింపేందుకు ఎమ్మెల్యే సాంబన్న సారథ్యంలో పర్చూరు నియోజకవర్గంలో తొలిసారి ప్రతిపక్ష నేత చంద్రబాబు చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర కనీవిని ఎరుగని రీతిలో విజయవంతమైంది. రాష్ట్ర చరిత్రలో ప్రతిపక్షంలో సైతం పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. సభ సక్సెస్ కావడంతో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌లో నూతన జోష్ మొదలైంది.

**కార్యకర్తలకు అండదండగా....**

వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీ నేతల అరాచకాలు దౌర్జన్యాలు మితిమీరి పోయాయి. రాజకీయ కక్షతో చిన్నగంజాం మండలం రుద్రమాంబపురంలో తెలుగుదేశం పార్టీ మహిళ కార్యకర్తను తీవ్రంగా వేధించి బలి తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఈ ఘటనపై చెలించిన ఎమ్మెల్యే ఏలూరి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును రుద్రమంబపురాన్ని సందర్శించి ఆ కుటుంబాన్ని ఓదార్చేలా ఏలూరి చొరవ మానవతా విలువలకు దర్పణంగా నిలిచింది.

**అక్రమ కేసులకు వెరవక... బెదరక**

వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిపక్ష పార్టీ నేతలపై అక్రమ కేసులు మోపుతూ అణగదొక్కేందుకు తీవ్ర యత్నాలు సాగించినా ఎమ్మెల్యే ఏలూరి ఎదురొడ్డి నిలిచారు. పర్చూరులో తెలుగుదేశం పార్టీ జయకేతనం ఎగరవేయడంతో ఆ పార్టీ ముఖ్య నేతలపై పగబట్టి ప్రతీకార చర్యగా కేసులు బనాయించి వైకాపా పెద్దలు బెదిరింపులకు పాల్పడ్డారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన ఓ నేతపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపేలా పన్నాగం పన్నారు. ఆ కుట్రలను పసిగట్టిన ఎమ్మెల్యే ఏలూరి న్యాయపరంగా ఎదుర్కొని అధికార పార్టీ కుట్రలను ఎండగట్టారు. అలాగే పర్చూరుకు చెందిన 18 మంది తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఎమ్మెల్యే ఏలూరి వారి దుష్టపన్నాగాన్ని తన చాకచక్యంతో తిప్పి కొట్టారు.

**వ్యాపారాలను టార్గెట్ చేసి.. ఆర్థికంగా అష్టదిగ్బంధనం**

ఏలూరి స్థాపించిన వ్యాపారాలను వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసి దెబ్బతీసేందుకు తీవ్రంగా యత్నించింది. పలుమార్లు వైసిపి ప్రభుత్వం కుట్రలు కుయుక్తులతో కంపెనీ ప్రతిష్ట దిగజార్చేలా అధికార దుర్వినియోగానికి పాల్పడింది. ఎక్కడ ఎలాంటి ఆధారాలు లేకపోయినా ఎమ్మెల్యే ఏలూరినే లక్ష్యంగా చేసుకొని సంబంధంలేని పరిశ్రమలపై దాడులు నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు కొందరిని ఏలూరి పేరు చెప్పాలంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఆర్థిక అష్టదిగ్బంధ నానికి యత్నించారు. చివరకు ఎలాంటి ఆధారాలు లేక చేసేదేమీ లేక నీలి మీడియాలో ఏలూరిపై విషం చిమ్మారు. అలాగే ఆయన అనుచరులు,పార్టీ కార్యకర్తల వ్యాపారాలపై అధికార దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారు. అధికారం ముసుగులో వైసిపి రౌడీ మూకలతో గ్రానైట్ వ్యాపా రులపై సైతం దాడులకు తెగబడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి అక్రమార్కులకు అడ్డుగా నిలిచి వ్యాపారులకు వెన్నుదన్నుగా నిలిచారు.

**హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా.. ప్రజా విజేత సాంబన్న**

నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలే ప్రాణంగా కార్యకర్తల ఊపిరిగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి ప్రజా విజేతగా నిలిచారు. రెండు పర్యాయాలు ప్రజల ఆశీస్సులు ఆప్యాయతతో అసెంబ్లీలో అడుగు పెట్టారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారు అప్పగించిన బాధ్యతను భుజస్కందాలపై వేసుకొని సమర్థవంతంగా నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేలకోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి అనే ఆయుధాన్ని పరిచయం చేశారు. ప్రతిపక్షంలో సైతం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగించారు. పేదలకు అవసరమైన వైద్యాన్ని... తన ట్రస్ట్ ద్వారా కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందించి ప్రాణదాతగా మెలుగుతున్నారు. అటు పార్టీ అధ్యక్షుడిగా ఇటు ఎమ్మెల్యేగా... బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల జేజేలు అందుకున్నారు. అన్ని వర్గాల ప్రజలకు పెద్దన్నగా, సాంబన్న చేరువయ్యారు.

## ఎండిఎం నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్నం భోజన ఎండిఎం నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అందించాలని వేమూరు ఎంఈఓ-2 రోజ్ ల్యాండ్ సూచించారు.శనివారం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఎండిఎం నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్వాహకులు వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఎంఈఓ-1 వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు,ఆర్ పి సుధారాణి,ఎండిఎం నిర్వాహకులు న్నారు.

## జిల్లా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా గ్రంథాలయంలో శనివారం వేసవి శిక్షణ శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులతో గ్రంథాలయంలోని నీతి కథలు, పంచతంత్ర కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలగు పుస్తకాలతో పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీష్, మెడిటేషన్, మ్యాథ్స్‌లో ఈజీ పద్ధతిలో బేసిక్ ఆల్జీబ్రా ఫార్ములాస్ నందు శిక్షణ, డ్రాయింగ్ క్లాస్‌లు నిర్వహించారు. అనంతరం కృష్ణ దేవరాయలు భువనవిజయం పద్య కవి సమ్మేళనం పిల్లలతో నాటక రూపంలో చేయించటం జరిగింది. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరంనకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు, అతిథులకు అల్పాహారం పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, సిహెచ్.సుధాకర్ రావు, జాలాది మోహన్ బాబు, కాశీ విశ్వనాథ్, యస్.షిర్డీ సాయిరాం, సృష్టి ఆర్ట్స్ అకాడమీ టీం టి.రవీంద్ర, టి.శిరీషా, దాసరి లక్ష్మి ప్రసాద్, గాయకులు గుర్రం శంకరప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది కె. సంపూర్ణమ్మ, డి సందీప్, పి.ఇమ్మానుయేలు, యస్. అనిల్ బాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఐనంపూడి నరసింహం, సామాజిక కార్యకర్త నున్నా ఆంజనేయులు, డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమజ్జయంతి పండగ ఘనంగా నిర్వహించారు. సోమవరప్పాడు, తూర్పు గంగవరం గ్రామం పడమర బజారులో ఉన్న వీరాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారికి ఆలయ పండితులు దీక్షతులు సీతా రాములు, చందన అభిషేకాలు, సింధూరం, తమలపాకు ఆకులతో పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎత్తకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాటు చేశారు.

## జూలై 7న ఈదుమూడిలో 'మాదిగల జన జాతర'ను విజయవంతం చేయండి

### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఈనెల 7వ తేదీన ఈదుమూడి గ్రామంలో తలపెట్టిన 'మాదిగల జన జాతర'ను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని ఎంసిఏ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. 30 సంవత్సరాలుగా మాదిగలను వర్గీకరణ పేరు చెప్పి మోసం చేస్తున్న నాయకుని తీరు, మాదిగ సమాజం ఇకపై నమ్మకుండా తను చేసిన మోసాలను వర్గీకరణ ముసుగులో మాదిగ జాతిని తాకట్టు పెడుతున్న తీరును వివరించారు. జూలై 7న జరుగు మాదిగల జన జాతర కార్యక్రమంలో ఇన్నాళ్ళు మాదిగలు చేస్తున్న వర్గీకరణ పోరాటానికి కలం ద్వారా, గళం ద్వారా ఆట ద్వారా, మాట ద్వారా జాతికి అండగా ఉన్న వర్గాలను ఆ వేదికపైన గౌరవించి సత్కరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జాతి కోసం జాతి లక్ష్యం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరులను స్మరించుకుంటూ వారి కుటుంబాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ వారిని ఆదుకునే బాధ్యతను తీసుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి మాదిగ జాతిలో ఎదిగిన ప్రముఖ రాజకీయ నాయకులను, ప్రజా సంఘాలను, ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానం పలుకుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడా నికి లక్షలాదిగా మాదిగలు తరలిరావాలని బ్రహ్మయ్య మాదిగ పిలుపునిచ్చారు.

## కౌంటింగ్‌కు సన్నద్ధం కావాలి




**మొదటి పేజీ తరువాయి** మీడియాకు పంపించాల్సి ఉన్నందున హైస్పీడ్ ఇంటర్నెట్ ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రిపోర్ట్స్ తయారుచేయడంలో కంప్యూటర్ ఆపరేటర్లు అంకెల పరంగా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పర్యవేక్షించాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి విషయాలలో అప్రమత్తత చేయడానికి, ఏవిధంగా కౌంటింగ్‌కు సన్నద్ధం కావాలో సిబ్బందికి అవగాహన కల్పించడానికి సోమవారం శిక్షణా కార్యక్రమంతోపాటు డ్రైరన్ కూడా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట డి.ఆర్.ఓ. ఆర్. శ్రీలత, ఇతర అధికారులు ఉన్నారు.



## ఉగ్ర నరసింహారెడ్డి అఖండ మెజారిటీతో గెలవాలని పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: 4న విడుదల కానున్న ఎన్నికల ఫలితాలలో టిడిపి కనిగిరి కూటమి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అఖండ మెజారిటీతో గెలవాలని టిడిపి యువ నాయకులు ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు పందిటి హరీష్ ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిం చారు. హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఇరువూరు నందు వెలిసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు సీఎం కావాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చలపతి సోమిశెట్టి లక్ష్మి నారాయణ, మెంటా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయస్వామి గ్రామోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్. పురం పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా శనివారం మధ్యాహ్నం అభయాంజనేయస్వామి గ్రామో త్సవం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ మీద ఉత్సవ విగ్రహాన్ని నెలకొల్పి అనంతరం పూజలు నిర్వహించి మేళతాళాల మధ్య భక్తుల ఆనందోత్సాహాలతో సి.ఎస్.పురం పట్టణంలో పలు వీధుల్లో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచిత్ర వేషధారణలు కోలాటాలు నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలినేని, ప్రణీత్‌రెడ్డి, కావ్యరెడ్డిలపై రౌడీషీట్ తెరవాలి



**మొదటి పేజీ తరువాయి** హితవు పలికారు. శనివారం ఒంగోలులో టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పోలీసుల తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కావ్యరెడ్డి విషయంలో తలెత్తిన వివాదం, రిమ్స్‌లో బాలినేని సృష్టించిన రౌడీయిజాన్ని ప్రజలంతా చూశారన్నారు. గంజాయి మత్తులో యువత టిడిపి నేతలు, కార్యకర్తలపై దాడులకు పాల్పడినా కూడా పోలీసులు వైసిపి నేతలను వదిలేసి టిడిపి నేతలపై రౌడీ షీట్‌లు ఓపెన్ చేయడం ఎంత వరకు సబాబు అని ప్రశ్నించారు. పోలీసులు దగ్గరుండి టిడిపి శ్రేణులను కొట్టించారన్నారు. సిసి ఫుటేజ్‌లతో రెండు సార్లు ఎస్పీకు ఫిర్యాదు చేసినప్పటికీ బాలినేని, ప్రణీత్‌రెడ్డి, కావ్యరెడ్డిపై చర్యలు తీసుకోలేదన్నారు. 137 మందిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తే వారిలో 62 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలను పెట్టడంపై పోలీసు తీరు ఎంటో అర్థమైపోతుందన్నారు. కేసులకు ఎవ్వరూ భయపడొద్దు, అండగా నేను ఉంటా, కోర్టులో న్యాయం పోరాటం చేద్దాం, ప్రైవేట్ కేసులు వేసి వైసిపి కోవర్టు పోలీసులకు బుద్ధి చెబుతామని అన్నారు. క్రమ శిక్షణకు మారు పేరు టిడిపి అన్నారు. ఎన్నికల ముందు కాని కౌంటింగ్ తర్వాత కాని అందరూ ప్రశాంత వాతావరణంలో ఉంటామని అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్కా, ఒంగోలులో టిడిపి గెలుపు ఖాయం, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కూటమికి ఎక్కువ సీట్లు వస్తాయని దామచర్ల ఆశా భావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వైసిపి కోవర్టులకు తగిన బుద్ధి చెప్పక మానమని దామచర్ల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొటారి నాగేశ్వరరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, తదితరులు ఉన్నారు.

## భావితరాలకు భవిష్యత్ కల్పించు స్వామి

### - హనుమత్ జయంతి వేడుకల్లో చిన్నారి



పామూరు, మేజర్‌న్యూస్: రోజు రోజుకు సమాజంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో భవిష్యత్తులో ఎటువంట ఆందోళనలు లేకుండా భావితరాలకు భవిష్యత్తులో ప్రసాదించండి స్వామి అని శనివారం జరిగిన హనుమత్ జయంతి వేడుకల్లో ఓ చిన్నారి వేడుకుంది. కోరికను మానస రా దీవిస్తాడో లేదో ఆధ్యాత్మిక ప్రపంచం వేచి చూడాల్సిందే.

# సమస్యల పరిష్కారానికి ఏపిటిఎఫ్ కృషి

- రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల
- ఏపిటిఎఫ్ జోనల్ కార్యాలయం ప్రారంభం

కనిగిరి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా ఏపీటీఎఫ్ పనిచేస్తుందని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల పేర్కొన్నారు. కనిగిరి పట్టణంలోని ఎమ్మెస్సార్ రోడ్‌లోని ఏపీటీఎఫ్ జోనల్ కార్యాలయాన్ని ఆమె శనివారం ప్రారంభించారు. జోనల్ కార్యాలయ ప్రారంభోత్సవ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలల పరిరక్షణకు ఏపిటిఎఫ్ సభ్యులు కృషి చేయాలని తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ కనిగిరిలోని ఆరు మండలాల ఉపాధ్యాయుల సౌలభ్యం కొరకు కనిగిరిలో ఈ కార్యాలయం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఉపాధ్యాయులు కార్యాలయ సేవలు వినియోగించుకోవచ్చని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి బి.రఘుబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ



ఉద్యమంలో కనిగిరి కీలకపాత్ర వహిస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యమంలోనూ కనిగిరి కార్యకర్తలు ముందు ఉంటారని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం జరిగే ఉద్యమంలో ఏపిటిఎఫ్ సభ్యులు కీలకంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ కనిగిరి జోన్ లోనీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఏపిటిఎఫ్ లో సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఐ.విజయ సారథి, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ యంవి కృష్ణయ్య, జిల్లా సబ్ కమిటీ సభ్యులు బీ.శేషారావు, పి.హనుమంతరావు, సిహెచ్ శివరామకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్లు నారాయణరెడ్డి, జె.వెంకటేశ్వర్లు, కే.శ్రీనివాసరావు, కనిగిరి జోన్ నాయకులు హజరత్ రెడ్డి, దండే శ్రీనివాసులు, కెవి సుబ్బయ్య, పాకల శ్రీనివాసులు, కే రామ్మోహన్, జేఎస్ ఆనందబాబు, తోట శ్రీనివాసులు, ఎన్.రమేష్ బాబు, ఓ.వెంకటేశ్వర్లు బివిఎస్ ప్రసాద్, బి.హరిబాబు, మచ్చ ప్రసాద్, ఇండ్ల ప్రసాద్, జీ.రామకృష్ణ, షేక్ రెహానా, పి.అరుణ, షేక్ నయుమ్, పెన్నా వేంకటేశ్వర్లు, సిహెచ్ చంద్ర శేఖర్, నజీర్, జీ.శ్రీహరీ, యం.రాములు, బీ.చిన్న నారాయణ, పి.మాల కొండయ్య, బత్తుల రవీంద్ర, జీ.ప్రభాకర్, కెవి భాస్కర్ రెడ్డి, 6 మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేధ సర్వో కంపెనీ, జిఇ ఏరోస్పేస్‌కి పేస్ విద్యార్థి ఎంపిక

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న వల్లెపు సురేష్ స్టేట్ బోర్డు జరిపిన ప్రాంగణ ఎంపికల్లో పాల్గొని మేథ సర్వో కంపెనీ, జిఇ ఎరోస్పేస్ కంపెనీలలో ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో పేస్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.యం.శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యోగం సాధించిన విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పేస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కోటిరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్స్ రూపా, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల కోఆర్డినేటర్ వర్మ పాల్గొన్నారు.



# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో హనుమాన్ జయంతి మహోత్సవ వేడుకలు భక్తులు వైభవంగా నిర్వహించారు. మెయిన్ బజారు గల సువర్చాలా శ్రీ ప్రసనంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి 15వ వార్షికోత్సవంను భక్తులు కన్నుల పండగగా నిర్వహించారు. స్వామి వారికి శనివారం సుప్రభాత సేవ,స్వర్ణ వజ్ర కవచదారి, భజరంగి భళి, పంచాత మృభిషేకం, సామూహిక తమలర్చన పూజలను వేదా పండితులు నిర్వహించారు. హనుమాన్ జయంతి మహోత్సవ కార్యక్రమంలో దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త లలిత్ సాగర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నిలువెత్తు నిదర్శనం, నిర్మలమైన దృష్టి, ఆకర్శించే నేత్రలు,ఎంత చూసిన తనివి తీరా సుందర స్వరూపం కల్గిన స్వామి శ్రీ సువర్చాలా సమేత ఆంజనేయ స్వామి అన్నారు. అనంతరం స్వామి వారికి లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపా రావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, కౌన్సిలర్‌లు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కురిచేడు రోడ్డులో ఆంజనేయ స్వామి, వెంకటాచలంపల్లి, రాజాం పల్లి, వీరయ్యపాలెం త్రిపుర సుందరి పురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ను భక్తులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆయా దేవాలయాలు వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# రాష్ట్రంలో కూటమిదే అధికారం: సోమరౌతు అనూరాధ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గత మే నెలలోజరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగు దేశం,జనసేన,బిజెపి కూటమి అధికారంలో కి రావడం ఖాయమని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ పేర్కొన్నారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని,రైతులకు,కౌలు రైతులకు ఇ తోధిక సాయం అందజేశారన్నారు. రాష్ట్రంలో అరాచక ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కూటమి ఏర్పాటుకు పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేశారని,



ఆయన కృషి ఎనలేనిదన్నారు.ఎగ్జిట్ పోల్స్ లో ప్రకటించిన విధంగా జనసేన కూటమి అధిక మెజార్టీ సాధించబోతున్నదని,అదేవిధంగా రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీ తో గెలుపొంది కూటమి ప్రభుత్వం ఏర్పడు తుందని, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అధిక మెజార్టీతో గెలుపొంది రాబోయే ప్రభుత్వంలో మంత్రిగా క్రియాశీలక పాత్ర పోషిస్తారని అనురాధ దీమా వ్యక్తం చేశారు.కూటమికి మద్దతుగా నిలిచిన ప్రజలందరికీ అనురాధ ప్రత్యేక కృతజ్ఞత లు తెలియజేశారు. రానున్న కూటమి ప్రభుత్వం లో కార్యకర్తలకు,ప్రజలకుపార్టీ అండగా ఉంటుందని,ప్రజలకు సేవ చేయటంలో కూటమి నాయకులు ముందుంటారని ఆమె పేర్కొన్నారు.

## హనుమాన్ నామస్మరణతో మారుమ్రోగిన దేవాలయాలు





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు దేవాలయంలో హనుమాన్ నామస్మరణతో మారు మ్రోగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాలు భక్తులు శనివారం ఉదయం నుండే భక్తులతో కిటకిటలాడియి. వేంపాడు క్రాస్ రోడ్డులో గల ఆంజనేయ స్వామి పెద్ద రావి పాడుమారెళ్ల, కొమ్మవరం, పూరిమెట్ల, ఊళ్ళ గళ్ళు, పసుపు గళ్ళు, పులిపాడు, కెల్లంపల్లి, పలుకురాళ్ల తండా, మక్కెన వారి పాలెం, కొమ్మవరం, జమ్మల మడక, బొప్పిడి వారి పాలెం, ఈదర, పూరిమెట్ల, ఉమా మహేశ్వర పురం గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి భక్తులు తమలపాకులతో అర్చనలు నిర్వహించారు. భక్తులు పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించుకున్నారు. ఆయా దేవాలయాలు వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు.

# కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల నిబంధనలు పాటించాలి

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ కు హాజరయ్యే రాజకీయ పార్టీలకు చెందిన కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వేమూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వసంత రాయుడు సూచించారు. శనివారం వేమూరు మండల పరిషత్ కార్యాలయంనందలి రోశయ్య సమావేశ హాలులో కౌంటింగ్ హాజరయ్యే రాజకీయ పార్టీ ల కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం గం 7 ల కల్లా కౌంటింగ్ హాలుకు హాజరవ్వాలని ఎనిమిది గంటలకు కౌంటి ంగ్ ప్రారంభం అవుతుంది అన్నారు. వారి వద్ద పెన్ను, పేపర్ తప్ప ఇటువం టివి ఉండకూడదన్నారు,సెల్ ఫోన్ లు కౌంటింగ్ హాలులోనికి అనుమ తించబడవని ఆయన గుర్తు చేశారు.నిబంధనలకు వ్యతిరేకంగా అనుసరించిన ఏజెంట్లను బయటికి పంపించేయడం జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్లో ప్రవర్తించాల్సిన



విధానంపై పలు సూ చనలు అందజేశారు.ఆయనతో పాటు డి.ఎస్.పి మురళీ కృష్ణ,వేమూరు, చుండూరు,సిఐలు రామకృష్ణ, శ్రీనివాస రావు,వేమూరు తహసిల్దారు తదితరులున్నారు.

# ప్రతిభాపురస్కారాన్ని అందించడం ప్రకాశం సాంప్రదాయం

## -కంచర్ల రామయ్య





కందుకూరు, మేజర్‌న్యూస్: ఆర్థికంగా ధనవంతులు కాకపోయినా సంపన్నమైన సేవా గుణం కలిగిన ముగ్గురు వ్యక్తులకు గౌరవ డాక్టరేట్ లభించడం హర్షదాయకమని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అన్నారు. కందుకూరు పట్టణంలో సామాజిక సేవ విభాగంలో చక్కా వెంకట కేశవరావు, రవ్వా శ్రీనివాసులు, వల్లూరి కోటేశ్వరరావు గౌరవ డాక్టరేట్లు తీసుకున్న సందర్భంగా ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో సభా కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో ఏ రంగంలోనైనా గుర్తింపు తెచ్చుకున్న వారికి ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వారిని ఘనంగా సన్మానించుకునే సాంప్రదాయం ఉందని అన్నారు. సమాజంలో సేవ చేసే వారికి ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అలాంటి సేవ చేశారు కాబట్టి చక్కా వెంకట కేశవరావు, రావ్వా శ్రీనివాసులకు, వల్లూరి కోటేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్లు లభించాయని అన్నారు. చదువుతోపాటు సేవ కూడా ఎంతో ముఖ్యమని డాక్టర్ రామయ్య కళాశాల విద్యార్థులకు సూచించారు.

**ప్రతిఒక్కరు సేవా మార్గంలో నడవాలి....**

కార్యక్రమంలో పాల్గొన్న హరిణీప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో సేవా మార్గంలో నడవాలని అన్నారు.

అప్పుడే సమాజానికి మంచి జరుగుతుందన్నారు. ప్రతిభాను గుర్తించడం,వారికి ప్రోత్సాహన్ని అందిచడాన్ని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల సాంప్రదాయంగా కొనసాగిస్తన్న విధానం ఎందరికో స్ఫూర్తిదాయకం అని మల్లికార్జునరావు అన్నారు.

**గ్రామీణ విద్యార్థుల భవితకు ప్రకాశం దిక్సూచి.....**

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్.వి ( రావులకొల్లు వెంకటేశ్వర్లు ) మాట్లాడుతూ సమాజంలో గుర్తింపు తెచ్చుకోవడం అంటే దాని వెనక ఎంతో శ్రమ, నిస్వార్థ సేవ ఉంటుందని అన్నారు. ఆ కోవకు చెందిన వారి కేశవ, శ్రీను, కోటేశ్వరరావు అని అన్నారు. విద్యార్థులు కూడా తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మారుమూల ప్రాంతంలో డాక్టర్ కంచర్ల రామయ్య ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు చేశారని అన్నారు. ప్రకాశం కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది విదేశాల్లో మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఇలాంటి మంచి అభినందన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న కరస్పాండెంట్ కంచర్ల రామయ్యను అభినందించారు.

# నేత్రపర్వంగా రథోత్సవం

**– చీమకుర్తిలో వైభవంగా హనుమ జయంతి వేడుకలు.**

**– పోటెత్తిన భక్తులు...**


చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో జై హనుమాన్....జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగాయి. శనివారం హనుమ జయంతి రావటంతో భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ క్యూలైన్లు మొత్తం నిండిపోయాయి. స్వామి వారికి ఉదయం 3 గంటల నుంచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు, అష్టావధాని బ్రహ్మశ్రీ ఇలపావులూరి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకొనేందుకు పట్టణం నలుమూలల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీ అభయాంజనేయ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. అంతేకాకుండా భక్తులకు దేవస్థాన గుడి సమీపంలో అన్నధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.



**– నేత్రపర్వంగా రథోత్సవం..**

శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో హనుమ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రథోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. స్థానిక హరిహరక్షత్రం వద్ద నుండి ఒంటె వాహనంపై ఉత్సవ మూర్తులు సువర్చలా సమేత ఆభయాంజనేయ స్వామి వారితో రథోత్సవం మేళ తాళాలతో బారీగా భక్తులు హాజరై మొయిన్ రోడ్డు, ఇసుకవాగు సెంటర్ మీద రథోత్సవం వైభవంగా కొనసాగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థాన కమిటీ







చైర్మన్ పుత్తూరి ఆంజనేయులు, ఒంటె వాహనం సమర్పించిన దాత డా.మద్దాళి మాధవరావు, అంజనీదేవి దంపతులు, కార్యదర్శి పి.సాంబశివరావు, గుద్దంటి పవన్, కడవా రామక్రిష్ణ, వద్ది శంకరావు, జట్ల మురళీ, కడవా శ్రీనివాసరావు, శీలం రాజా, నారాయణ వెంకట్రావు, వడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లు సృష్టిస్తే జైలుకే




చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఓట్ల లెక్కింపు రోజున లేదా ఆ తర్వాత అల్లర్లు సృష్టించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, విద్వేషాలు రెచ్చగొట్టడం, మితిమీరి ప్రవర్తించడం వంటివి చేస్తే జైలుకు వెళ్లక తప్పదని చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు హెచ్చరించారు. ఎన్నికల ఓట్లు లెక్కింపు ఈ నెల 4వ తేది జరుగునన్న సందర్బంగా చీమకుర్తి పట్టణం మరియు రూరల్ ప్రాంతాలల్లో 144 సెక్షన్, 30 యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సి.ఐ.దుర్గా ప్రసాదు కోరారు. నలుగురు అంతకంటే ఎక్కువమంది గుమిగూడరాదన్నారు. ఎగ్జిట్‌పోల్స్ ఫలితాల విడుదల తర్వాత బావోద్వేగాలకు గురికావటం, ఇతరులను రెచ్చగొట్టడం, కించపరచే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ.దుర్గా ప్రసాదు హెచ్చరించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో గెలుపు ఎన్డీఏ కూటమిదే

**- ఎమ్మెల్యే స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమిది గెలుపుని ఎమ్మెల్యే స్వామి జోష్యం చెప్పారు. కొండేపి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభివృద్ధి ఎమ్మెల్యే స్వామి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల



సత్య శనివారం తిరుమలలో కలియుగ దైవం వెంకటేశ్వరస్వామినీ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొండేపి ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని విధాల ప్రయత్నాలు చేసిన ప్రజలు ఎన్డీఏ కూటమికి మద్దతు పలికారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం. త్వరలో నే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్. చిత్తూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి గురజాల జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర గెలవాలంటూ పూజలు

**- రాష్ట్రానికి చంద్రబాబు సీఎం కావాలి**

**- కనిగిరికి ఉగ్ర ఎమ్మెల్యే కావాలని**

**పూజలు నిర్వహించిన ఆకుపాటి మిత్ర బృందం**



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవాలని టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ఆదేశాల మేరకు ఆకుపాటి మిత్రబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం



పట్టణంలో వెలసి ఉన్న శ్రీవల్లి భుజంగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, కె.కోటి, జి.మాలకొండయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.కె అఫ్రిద్, కె.భాను, సాయి లక్ష్మణ్, చందు, జస్వంత్, హరీష్, పండు, భరణి, ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులును ఇబ్బందులకు గురి చేస్తున్న నేటి ప్రభుత్వాలు

దర్శి, మేజర్‌న్యూస్: నేటి ప్రభుత్వాలు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని యు.టి.ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మీగడ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. శామంతాపూడి యంపిపి ఎస్‌హెచ్‌యం, మండల యు.టి.ఎఫ్ గౌరవ అధ్యక్షులు దామ గురుస్వాములు ఉద్యోగ విరమణ



కార్యక్రమం స్థానిక శ్రీనివాస పద్మావతి కల్యాణ మండపంలో శనివారం మండల యు.టి.ఎఫ్ అధ్యక్షులు మీనిగా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులు ప్రాధాన్యత తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నా తిరుపతి స్వాములు విద్యార్థులకు మెరుగు అయిన సేవలు అందించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారని అన్నారు. తిరుపతి స్వామి దంపతులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

# మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు త్రాగునీరు సమస్య, ఏవైనా ఇతర సమస్యలు తలెత్తకుండా అధికారులు అన్ని విధాల సహకరించాలని మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని దేవరకొండ సుజాత మాట్లాడుతూ ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత అధికారుల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. ఈ కళాశాల మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలోఅన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఉన్నాయని త్వరలో జూనియర్ కాలేజీకి కావలసిన సౌకర్యాలు అన్నింటిని సమకూర్చడంకూడాజరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో చదివిన పదవ తరగతి పిల్లలతో పాటు మండల స్థాయిలో ఉన్న పాఠశాలలలో చదివిన బాలబాలికలందరినీ ఆయా గ్రామాలలోని ప్రజా ప్రతినిధులందరూ చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరింది. ఈ ఏడాది నుండి అన్ని రకాల గ్రూపులతో జూనియర్ తరగతులుప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోనిబాల, బాలికలు 10వ తరగతితో వారి విద్యను ఆపివేయకుండా ఉన్నత చదువులు చదువుకోవడానికి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలఉండడం ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని విద్యాభివృద్ధికి కృషి చేయాలని, దీంతో అక్షరాస్యత శాతం పెరుగుతుందని కూడా అన్నారు.అనంతరం ముఖ్యమైన కొన్ని శాఖలైన వ్యవసాయం, ఆర్డబ్ల్యూఎస్, ఏపిఎం, విద్యుత్తు, ఈఓఆర్‌డి మరికొన్ని శాఖల అధికారులు అజెండా ప్రకటించకపోయిన అన్ని సమస్యలపై సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ తప్ప, ఎంపీడీవో బి.చంద్రశేఖర రావు, అన్ని పంచాయతీల సెక్రటరీలు, సంబంధిత అధికారు లైనమండల వ్యవసాయాధికారి టి.వెంకటేశ్వర్లు,ఆర్డబ్ల్యూఎస్, డిఈ నాగరాజు, విద్యుత్ ఏఈ హనుమ నాయక్ మండల విద్యాశాఖ అధికారిని దేవరకొండ సుజాత, ఏపిఎం డి.పిచ్చయ్య,మండలశువైద్యాధికారిని నందన,అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణవేణి, మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిని డాక్టర్ సోనీ, ఏపీవో కొండయ్య, పంచాయతీరాజ్ శ్రీనివాసరెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొనగా గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు తక్కువ స్థాయిలో పాల్గొన్నారు. సమావేశానికిహాజరుకావాలని ఎంపీడీవో చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులకు తెలియపరచినప్పటికీ కార్యాలయానికి ప్రజా ప్రతినిధులు ఎవరు పెద్దగా చేరుకోకపోవడం గమనార్హం. దీంతో సమావేశం వాయిదా పడుతుందనుకునే తరుణంలో కొంత ఆలస్యమైన ప్పటికి క్వారం సరిపోవడంతో ఎంపీడీవో బి.చంద్రశేఖర రావు అన్ని సమస్యలపై ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా సజావుగా సమావేశాన్ని కొనసాగించడం జరిగింది.

## యూనియన్ బ్యాంక్ ఆర్మడ్ గార్డ్ సయ్యద్ ఇబ్రహీం పదవీ విరమణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని యూనియన్ బ్యాంక్ నందు ముండ్లపాడు గ్రామానికి చెందిన ఆర్మడ్ గార్డ్‌గా పనిచేస్తున్న సయ్యాద్ ఇబ్రహీం పదవీ విరమణ కార్యక్రమంను యూనియన్ బ్యాంక్ సిబ్బంది



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఒంగోలు డి.జీ.యం.రవి శుభాకాంక్షలు తెలియచేశారు. సన్మానం అనంతరం సయ్యద్ ఇబ్రహీం అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.వి.వి.ఏస్.యం.మూర్తి, అసిస్టెంట్ మేనేజర్లు పవన్ కుమార్ రెడ్డి, బి.రవీంద్ర బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ పృథ్వీ రాజు, బ్యాంకు స్టాఫ్ కృష్ణారెడ్డి, అనీల్, ప్రభావతి, ప్రణవి, ఏ.బి.డి.తాఘర్, కిరణ్, అనీల్, నారాయణమ్మ, కొమరోలు యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్, వారి సిబ్బంది, సయ్యద్ ఇబ్రహీం భార్య గౌసియా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు

చీరాల, మేజర్ న్యూస్: వేసవి శిక్షణా తరగతులలో భాగంగా శాఖా గ్రంధాలయంలో విద్యార్ధులకు సృజనాత్మకత పెంపొందించే కార్యక్రమలను నిర్వహిస్తున్నామని గ్రంధపాలకురాలు డి ధనమ్మ అన్నారు. స్థానిక శాఖా



గ్రంధాలయంలో శనివారం విద్యార్ధులకు గ్రంధాలయంలోని పుస్తకాల పఠనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రంధపాలకురాలు డి ధనమ్మ విద్యార్ధులకు నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్ర తదితర విజ్ఞానదాయకమైన పుస్తకాలను విద్యార్థుల చేత చదివించారు. అనంతరం విద్యార్ధులకు బాటిల్ గేమ్‌పై పోటీలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదాలలో ఇరువురికి గాయాలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వేరు వేరు ప్రదేశాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ దుర్ఘటన శనివారం స్థానిక ఓవర్ బ్రిడ్జీ పై మరియు పేరాల సెంటర్లలో చోటుచేసుకుంది. స్థానిక తెలిపిన వివరాల మేరకు ఒంగోలుకు చెందిన కేశవ్ అనే వ్యక్తి మధ్యం సేవించి మత్తులో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కేశవ్‌కు గాయాలు కాగా ఇతర వాహనచోదకులు కేశవ్‌ను చికిత్స



నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అదే విధంగా స్థానిక పేరాల సెంటర్‌లో కంభం ప్రాంతానికి చెందిన పవన్ మద్యం మత్తులో నడుచుకుంటూ వస్తూ ఉండగా ప్రమాదవాశాత్తు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వెనుక చక్రం కింద పవన్ ఎడమ కాలు పడి నుజ్జు నుజ్జు అయ్యింది. ఈ ప్రమాధంలో పవన్‌కు తీవ్ర గాయాలు కాగా ఇతర వాహన చోదకులు ప్రమాధాన్ని గుర్తించి ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించగా ప్రధమ చికిత్స అనంతరం పవన్‌ను తక్షణమే గుంటూరు వైద్యశాలకు తరలించారు.

## సమాజ సేవలో గుర్రం – గుంటూరు

చీరాల, మేజర్ న్యూస్: గుర్రం బధిరీనాథ్ మరియు గుంటూరు రామమోహానరావులు సమాజ సేవా కార్యక్రమాలలో పలువురి ప్రశంసలను అందుకుంటున్నారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక గరల్స్ హైస్కూల్ సెంటర్ వద్ద మజ్జిగ పంపిణీ




కార్యక్రమాన్ని గుర్రం బధిరీనాద్, గుంటూరు రామోహానరావులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో భాగంగా గత 16 నెలల నుంచి హైస్కూల్ క్రీఢా ప్రాంగణంలో పురపాలక సంఘం సహాకారంతో మరుగుదొడ్లుకు మైనర్ మరమ్మతులు శుభ్రం చేసేందుకు అవసరమైన మెటీరియల్‌ను సరఫరా చేస్తున్నామని గుర్తు చేశారు. అదే విధంగా వ్యాయామం చేసేవారికి, క్రీఢాకారులకు వేసవి దాహార్ధిని తీర్చుటకు రోజుకి 4 చల్లటి తాగునీరు క్యాన్లు 2 నెలల నుంచి సరఫరా చేస్తున్నామన్నారు. అదే విధంగా పేరాల కూరగాయల మార్కెట్ఎదురు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి నీటి చలివేంధ్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, బధిరీనాధ్, గుద్దంటి రమేష్‌బాబు, షేక్ దరియా సాహేబ్, చింతా రమేష్, సుబ్బారావు, రామారావు, రాధాకృష్ణ, శ్రీనివాసరావు, మధుసూధనరావు తదితర వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవి దాహార్ధికి మజ్జిగ పంపిణీ

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య వేసవిలో పాదాచారుల దాహార్ధిని తీర్చేందుకు మజ్జిగను పంపిణీ



చేశారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద శనివారం మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంధ్రంలో ఎంఎం కొండయ్య చేతుల మీదుగా మజ్జిగ పంపిణీని చేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు.

## ప్రశాంత లెక్కింపుకు పటిష్ట బందోభస్తు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ప్రశాంత ఓట్ల లెక్కింపుకు పటిష్ట భందోభస్తు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ వకుల్ జిందాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఈ నెల 1వ తేది నుంచి 5వ తేది వరకు సమస్యాత్మక ప్రాంతాలలో, గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో ఓట్ల లెక్కింపు రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుందని, రెండు డ్రోన్‌లను ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా నిర్వహించామన్నారు. నిబంధనలను అతిక్రమించిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా



ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బేతపూడి ప్రసాద్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి తోరటి ఐజాక్ మృతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః బైక్‌పై వెళుతూ అదుపుతప్పి ఎదురుగా ఉన్న కరెంటు స్తంబమునకు తగిలి తోరటి ఐజాక్ (11) మృతిచెందారు. ఈ సంఘటన పి.నాయుడుపాలెం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు చీమకుర్తి మండలంలోని పి.నాయుడుపాలెం గ్రామంలో తోరటి ఐజాక్ మరియు అదే గ్రామానికి చెందిన తొరటి చందు మరియు తోరటి ఆనంద్‌లు శనివారం ఉదయం ఒకే మోటరు సైకిల్‌పై ముగ్గురు వెళుతూ పాటీమీదపాలెం వెల్లే రోడ్డు వద్ద శ్రీ ఆంజనేయస్వామి గుడి మలుపు వద్ద ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి ఎదురుగా ఉన్న కరెంటు స్తంభమునకు తగిలటంతో తోరటి ఐజాక్ అక్కడిక్కడే మృతిచెందారు. మృతదేహాన్ని పోష్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు పంపారు. మృతుడు తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ.దుర్గా ప్రసాదు తెలిపారు.

## 1వ తేది నాటికి జిల్లాకు చేరిన 1896 సర్వీస్ ఓట్లు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కలెక్టరెట్ నందు గల ఝూన్సీ లక్ష్మి, జిల్లా పోస్టల్ ఓటింగ్ పార్లమెంట్ స్పెషల్ ఆఫీసర్, ఛాంబర్‌లో పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం వచ్చిన 25 ఒంగోలు పార్లమెంట్ సంబందించిన సర్వీస్ ఓట్లు వచ్చాయి. వచ్చిన సర్వీస్ ఓట్లును రాజకీయ



పార్టీల ప్రతినిధులకు చూపించి ఎన్ని వచ్చినయో లెక్కించి పోస్టల్ బ్యాలేట్ బాక్సలో వెయ్యటం జరిగింది. మొత్తం సర్వీస్ ఓట్లు 6693 గాను జూన్ 1 తేది శనివారం నాటికీ మొత్తం 1896 ఓట్లు వచ్చాయి. ఈ ప్రక్రియ ఈ నెల 4వ తేది ఉదయం 8 వరకు రోజు వారిగా వచ్చిన సర్వీస్ ఓట్లను భద్రపరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నుండి దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ రీప్రజెంటీటివ్, కాంగ్రెస్ రసూల్, బీజేపీ రాజశేఖర్, కొమ్ము యోహాను, ఏడుకొండలు, రమణారెడ్డి, కొండారెడ్డి పిరమిడ్ పార్టీ సూర్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సీఎంగా జగన్ మళ్లీ ప్రమాణ స్వీకారం చేయాలని దర్గాలో ప్రార్ధనలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రిగా మరోసారి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డియే ప్రమాణ స్వీకారం చేయాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. కడప పట్టణంలో అమీన్ ఫిర్ దర్గాలో జరిగిన ప్రత్యేక దువా: కార్యక్రమంలో వైసీపీ గెలుపు కోసం ప్రార్థించినట్లు ఆయన వెల్లడించారు. ఈనెల 4వ తేదీన తమ దువా: ఫలిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం అండ్ మైనార్టీల ఆశకిరణం అంజాద్ బాషా, ఎంపీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బాలినేని శ్రీనివాస రెడ్డి, అన్నా రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్ జంకెవెంకట రెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్ వీరి తోపాటు ఎందరో నాయకులు, కార్యకర్తలు మండుటెండలను సైతం లెక్కచేయకుండా వైసీపీ పార్టీ విజయం కోసం కృషికి తగ్గ ఫలితం సీఎంగా మరోసారి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రమాణం చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల పోలింగ్ సరళీ కూడా ఇదే తెలియజేస్తోందని ఆయన వెల్లడించారు. ఎన్నికల్లో వైసీపీ గెలుపునే ఇప్పటికే ప్రజలు నిర్ధారించేశారని, వాటి వెల్లడి ఒక్కటే ఇక తరువాయి అన్నారు. ఏపీలో మరోసారి ప్రజారంజక పాలన జగన్ నాయకత్వంలో సాగడం ఖాయమని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ధీమా వ్యక్తం చేశారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: హనుమజ జయంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని సి.నాగుల వరం గ్రామంలో వెలసిన అతిపురాతన మహిమాన్వితమైన చరిత్రకలిగిన పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమమజ్జ యంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ములవిరాట్టుకు ఉత్సవవిగ్రహానికి ఇతర దేవతామూర్తులకు పంచామృత అభిషేకం సింధూరఅభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి అర్చకులు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఆంజనేయస్వామి మాలధారణస్వాములు ఇరుముడులు కట్టుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఆంజనేయస్వామికి ఇతర దేవతామూర్తులకు మహానైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను ఆవరణలో ప్రత్యేకపీఠంపై అలంకరణచేసి పూజలుచేసిన ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుని పూజలుచేసి మొక్కుబడులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. హనుమమజ్జయంతి సందర్భంగా భక్తులకు గ్రామసర్పంచ్ ముప్పాళ్ళ సరోజనమ్మ వసంతరాజు, దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ మూరం మొరార్జీ





అధ్వర్యంలో దేవస్థానం తరపున భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. హనుమమజ్జయంతి సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో దేవస్థానం ఆవరణమంతా భక్తజనసందడి నెలకొని కోలాహలంగా ఉన్నది. అదేవిధంగా మండలకేంద్రమైన సిఎస్ పురం జిల్లాపరిషత్ పాఠశాల సమీపంలో అభయాంజనేయస్వామి దేవస్థానంలో హనుమమజ్జయంతి సందర్భంగా అభిషేకం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దాతల సహకారంతో దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కోవిలంపాడు, సి.ఎస్.పురం పామూరు రహదారి రైసుమిల్లు ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా దేవస్థానాలవద్ద భక్తుల కోలాహలం నెలకొన్నది.

## దివ్యాంగుల పిల్లలకు ప్రభుత్వ ప్రత్యేక విద్యావసతులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో దివ్యాంగుల పిల్లలకు ప్రత్యేక విద్యావసతులు కల్పిస్తున్నట్లు అందుకోసం మండలంలో దివ్యాంగుల పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించుటకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి అన్నారు. జిల్లా సమగ్రశిక్ష అభియాన్ అధికారుల అదేశాలమేరకు శనివారం మండలంలో పాఠశాలలో నమోదుకాని దివ్యాంగుల పిల్లలను గుర్తించడానికి ఐఈ ఆర్‌పి సిబ్బంది చేపడుతున్న సర్వేను ఎంఇఓలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా ఎంఇఓలు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 25మంది వినికిడి లోపం, మాటలు రానివారు, మందబుద్ధి గలవారు,అదేవిధంగా వివిధ రకాల ప్రత్యేక అవసరాలు కలిగి ఉన్న పిల్లలు ఉంటే ఐఈఆర్‌పి సిబ్బందికి వివరాలు అందించాలని దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. వివరాలకు 9010276224, 9848660645 నెంబర్లకు సమాచారం తెలపాలని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, ఐఈఆర్‌పిలు వి.వెంకటరావు, కె.రంజిత్ ఉన్నారు.

## ఎబి వెంకటేశ్వరరావును కలిసిన మాధవప్రసాద్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఇంటిలిజెన్స్ మాజీఅధికారి, ఆంధ్రప్రదేశ్ ప్రింటింగ్ స్టేషనరీ డైరెక్టర్ జనరల్ ఏబీవెంకటేశ్వరరావును మిట్టపాలెం నారాయణస్వామి ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.



శుక్రవారం రాత్రి పదవీవిరమణ చేయుచున్న సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావును విజయవాడలోని ముత్యాలంపాడు ప్రభుత్వ ముద్రణాలయం కార్యాలయం వద్ద కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## ఘనంగా హనుమజ్జయంతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: హరి హర క్షేత్రంలోని ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో హనుమజ్జయంతి పర్వదిన సందర్భంగా ఉదయం శ్రీ స్వామివారికి మన్యుసూక్త హెూమము తదుపరి 250 కలిశాలతోస్వామివారికి మహా పంచామృతాభిషేకం తదుపరి సామూహిక





స్వామి వారికి సామూహిక తమలపాకులతో లక్ష తమలపాకులతో ఆకు పూజ సహస్రనామావళి ఆకు పూజ కార్యక్రమం జరిగినది భక్తులు విశేషంగా పాల్గొన్నారు. మధ్యాహ్న కాలంలో విరివిగా అన్నదాన కార్యక్రమం జరిగినది రాత్రికి నగరోత్సవం జరుగుతుందన్నారు.

## పాఠశాల కుకింగ్ ఏజన్సీ నిర్వాహకులకు శిక్షణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనపథక నిర్వాహకులకు ఒకరోజు శిక్షణాకార్యక్రమం శనివారం సిఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు శక్తివంతమైన నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని గోరుముద్ద పథకం ప్రవేశపెట్టినట్లు మధ్యాహ్న భోజన కుకింగ్ ఏజన్సీ నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన మెనూప్రకారం తప్పనిసరిగా అందించాలని నాణ్యతాలోపం



కారణంగా విద్యార్థులు అనారోగ్యం పాలవకుండా ఆరోగ్యంగా ఉండేవిధంగా చూడవలసిన భాద్యత కుకింగ్ ఏజన్సీల భాద్యత అని అదేవిధంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు నూరుశాతం పాఠశాలలో తినేవిధంగా కుకింగ్ ఏజన్సీలు కృషిచేయాలని తెలిపి మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలుకు ఏజన్సీలు కృషిచేయాలని తెలిపి రూపొందించిన మెనూ వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రోత్సహక బహుమతులు ముగ్గురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, సిఆర్‌పి సతీష్, ఆపరేటర్ ప్రవీణ్, కుకింగ్ ఏజన్సీ నిర్వాహకులు ఉన్నారు.

## వైభవంగా హనుమత్ జయంతి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ కొష్టాలు సెంటర్ నందు వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం అంగరంగ వైభవంగా హనుమాన్ స్వామి వారి కళ్యాణం ఆలయ అర్చకులు మద్దిపాటి వెంకటరమణ దీక్షితులు, వారి కుమారులు మారుతి దీక్షితులు, గోపయ్య పంతులుగార్ల ఆగమ శాస్త్ర ప్రకారం అలంకరణతో జరిగింది. ఈ కళ్యాణానికి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, సుదూర ప్రాంతాల భక్తులు తండోపతండాలుగా పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి, పరవశించి ఆనందించారు.



తదుపరి స్వామి వారి కమిటీ వారు తలపెట్టిన అన్నదాన కార్యక్రమాన్ని అడిగిన వారికి లేదనకుండా అన్నప్రసాదాన్ని భక్తులకు అందించారు. శ్రీ ఆంజనేయ స్వామి వారి కళ్యాణం కార్యక్రమ సందర్భముగా ఆంజనేయ స్వామి వారి వేషాధారణలో సీతారాంపురం గ్రామస్తుడు , కళాపోషకుడు మండవ ఆంజనేయులు భక్తులతో కలిసి స్వామివారి నగరోత్సవములో స్వామివారి కీర్తనలు పాడూతూ, మేళతాళాలకు అనుగుణంగా నాట్యము చేయుచూ గ్రామ ప్రజలను, నగరోత్సవమునకు వచ్చిన భక్తులకు ఆనందాన్ని కలిగించుచూ స్వామి వారి వేషాధారంలో తాను పారవశ్యం చెందుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

## వడదెబ్బ లక్షణాలపై అవగాహన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం ప్రాథమిక కేంద్రంలో డాక్టర్ మౌనిక వేడిగాలు కారణంగా వడదెబ్బ లక్షణాలపై



ప్రజలకు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెమట పట్టకపోవడం శరీర ఉష్ణోగ్రతి పెరగడం, వణుకు పుట్టేడం, ఫిట్స్ లక్షణలు ఉన్నచో వడదెబ్బగా నిర్ధారించవచ్చని అన్నారు. వడదెబ్బ తగిలినచో చేయవలి సినవి నీరు, పళ్ళరసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, 15 గ్లాసులు నీరు త్రాగాలి. శుభ్రంగా రెండు పూటలా స్నానం, భోజనం మితంగా తీసుకోవాలి, బయటకు వెళితే గొడుకు తీసుకొని వెళ్ళాలి, ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలని అన్నారు.

## ముగిసిన హాకీ వేసవి శిక్షణ శిబిరం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన హాకీ వేసవి శిక్షణ శిబిరం శనివారంతో ముగిసిందని పిఈటి టి.రవికుమార్ (హాకీ రవి) తెలిపారు. నెల రోజులపాటు జరిగిన ఈ శిక్షణ శిబిరంలో క్రీడాకారులు రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, హాకీ పోటీలలో పాల్గొనటకు ఈ శిక్షణ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రకాశం జిల్లాలో ఎక్కడా లేనివిధంగా మైనంపాడులో ప్రతి సంవత్సరం హాకీ సమ్మర్ కోచింగ్



క్యాంప్ నిర్వహిస్తున్నామని, తిరుమల శెట్టి రవికుమార్ (హాకీ రవి)తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హాకీ క్లబ్ మైనంపాడు అధ్యక్షులు గొడుగు కాలేషా మాట్లాడుతూ ప్రతి వేసవిలో ఫ్రీగా నిర్వహిస్తున్న హాకీ శిక్షణ వలన రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో మైనంపాడు క్రీడాకారులు అధిక సంఖ్యలో ఎంపిక అవుతున్నారని వీరికి శిక్షణ ఇస్తున్న పిఈటి రవి కుమార్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, హాకీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# నేడు మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు ఆదివారం ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నేటి నుండి 4వ తేదీ వరకు మాగుంట పర్యటన వివరాలను తెలియజేశారు. ఉదయం 11 ఒంగోలు రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

3వ తేదీ ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 11.30కి మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 7 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 4వ తేదీ ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 9 గంటలకు ఒంగోలులో రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో జరుగు ఒంగోలు పార్లమెంట్, శాసనసభ 7 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పరిశీలన, 11.30కి ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.





# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రకటించారు.బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ కలిసి శనివారం పరిశీలించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూముల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులు, పోటీలో ఉండే అభ్యర్థులు, వారి ఏజెంట్లు లోపలికి వెళ్లే మార్గాలకు సూచిక బోర్డులు స్పష్టంగా ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈసిఐ మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలు సంసిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. ఈ నెల నాలుగో తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనున్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 14ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఉండగా, 12 కేంద్రాలలో ఈవీఎం యంత్రాలు, మిగిలిన రెండు కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తామన్నారు. అఫీషియల్ కమ్యూనికేషన్, పబ్లిక్ కమ్యూనికేషన్, మీడియా సెంటర్ లను ఏర్పాటు చేశామన్నారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల లోపు వాహనాలకు అనుమతి లేనందున అందరూ నడిచి రావాల్సి ఉంటుందన్నారు. వాహనాలకు పార్కింగ్ జోన్ సిద్ధం చేశామన్నారు. బ్యారికేడ్లు ఏర్పాటు వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైసులు లోపలికి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది ఉదయం 5 గంటలకు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ రోజు అభ్యర్థుల వాహనాల నిలుపుదల స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

బాపట్ల మేజర్ న్యూస్: ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్దకు వచ్చు వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్. వాహనాలు పార్కింగ్ ప్రదేశాలలోకి వెళ్లడానికి రావడానికి అనువుగా ర్యాంపులను ఏర్పాటు చేయాలి.ఎవరి వాహనం ఏ పార్కింగ్ ప్రదేశంలోకి వెళ్ళాలో అర్థమైయే విధంగా సూచిక బోర్డులు, ఫ్లాక్సీలు ఏర్పాటు చెయ్యాలి. పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు వారికి కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ రోజు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్దకు వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, వివిధ పార్టీల అభ్యర్థులకు, ప్రభుత్వ ఉద్యోగుల వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి అనువైన స్థలాలను సిద్ధం చేసి ఉంచడం జరిగిందన్నారు. ఎవరికి కేటాయించిన ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని ఎస్పి తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రవేశ ద్వారానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన బ్యారిగేట్స్ వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించడానికి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులు వారి వాహనం నుంచి దిగి కౌంటింగ్ కేంద్రాలలోకి వెళ్ళాలని, వారు వచ్చిన వాహనాన్ని వారికి



సూచించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రానికి వచ్చు అభ్యర్థులందరి వాహనాలను కమ్మజన సేవా సమితి (కమ్మ కళ్యాణమండపం) ప్రక్కన, దాని ఎదురుగా ఉన్న రెండు ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాల న్నారు. కౌంటింగ్ కేంద్రానికి వచ్చు అధికారులుకు, సిబ్బందికి (పోలీసు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ అధికారులు) విలియంబూత్ కాలేజీ వద్ద పార్కింగ్ ప్రదేశం కేటాయించడం జరిగిందన్నారు. పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు టిడిపి, మిత్ర పక్షాల ఏజెంట్ లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు చీరాల రోడ్డు(ఎన్ హెచ్-216)లోని వై-జంక్షన్ సమీపంలో రాయల్ మెరైన్ వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకోవాల న్నారు. పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు వై.యస్. ఆర్.సి.పీ పార్టీ ఏజెంట్లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు వెదుళ్ళపల్లి బ్రిడ్జ్ వద్ద గల బదిరుల పాఠశాలలో గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు చీరాల రోడ్డు లోని వై- జంక్షన్ వద్ద రాయల్ మెరైన్ కంపెనీ ఎదురుగా గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు టిడిపి, మిత్ర పక్షాల ఏజెంట్ లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు బి.ఇ.సి కాలేజీ వెనుక వైపు సుబ్బారెడ్డిపాలెం రోడ్ వద్ద గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాల న్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు వై.యస్.ఆర్ .సి.పీ పార్టీ ఏజెంట్లకు ఎన్ హెచ్-216 నుండి నాగేంద్రపురం వెళ్ళే రోడ్డు ప్రక్కన గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు బి.ఇ.సి కళాశాల వెనుక వైపు సుబ్బారెడ్డి పాలెం రోడ్ ప్రక్కన గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై వచ్చే అధికారులు, ఎజెంట్ లు అందరూ బి.ఇ.సి కళాశాల పక్కన 100 మీటర్ల పరిధి నుండి 200 మీటర్ల వరకు ఉన్న రోడ్డు మార్జిన్ లో పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే ఉద్యోగస్తులు తప్ప ఇతరులు ఎవరిని కౌంటింగ్ జరిగే కళాశాల పరిసరాలలోకి అనుమతి లేదని, ఒక వేళ అభ్యర్థులు, ఏజంట్లతో పాటు ఇతరులు ఎవరైన వచ్చిన వారిని పంపించివేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కౌంటింగ్ రోజు కళాశాల చుట్టు 2 కిమీ పరిధిని రెడ్ జోన్ గా పరిగణించడంతో పాటు బాపట్ల పట్టణం లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది, అంతేకాకుండా బాపట్ల పట్టణంలో పూర్తి నిఘా ఉంచుట నిమిత్తం రెండు డ్రోన్లను ఎగురవేయ్యడం జరుగుతుందని, వాటి ద్వారా కౌంటింగ్ కేంద్రాల పరిసరప్రాంతాలలో ఎవరైనా వున్న, పట్టణంలో ఎక్కడైనా ప్రజలు సమూహంగా చేరిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కనుక సాధారణ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు వారివారి ఇంటివద్దనే ఉండి ప్రసారమాధ్యమాల ద్వారా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను వీక్షించాలని, కౌంటింగ్ కేంద్రల పరిసరాల వద్దకు రావద్దని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ, బాపట్ల రూరల్ సీఐ శ్రీహరి, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న పిల్లలతో పని చేయిస్తే కఠిన చర్యలు

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో చిన్న పిల్లల చేత పని చేయిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హెచ్చరిం చారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 1 నుంచి 30 వ తేది వరకు జరిగే ప్రత్యేక తనిఖీల నేపథ్యంలో చేపట్టిన అవగాహన ర్యాలీని ప్రకాశం భవనం ఆవరణలో కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుకాణాలు, వాణిజ్య సంస్థలు, హెూటల్, సినిమా థియేటర్, మెకానిక్ షాప్స్, వెల్డింగ్ షాప్స్, ఇటుక బట్టీలు, పొగాకు గ్రేడింగ్ పాయింట్, గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు, హచరీస్‌లలో చిన్న పిల్లలతో పని చేయిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల కార్మికులు ఎక్కడైన పనిచేసినట్లు చూసిన వారైన పోలీస్ 100 నకు గాని, చైల్డ్ లైన్ నెంబర్ లకు గాని సమాచారం ఇవ్వవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు బి. పద్మావతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐసిడిఎస్ మాధురి, సహాయ కార్మిక కమీషనర్లు యం. కోటేశ్వరరావు, కె. పవన్ కుమార్, బి. అనిత వాణి, ఏహెచ్‌టియు సిబ్బంది రాజ్యలక్ష్మి, డిసిపివో దినేష్ కుమార్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి దామచర్ల దంపతులు ప్రత్యేక పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా టి. నాయుడుపాలెం గ్రామం లోని ఆంజనేయస్వామి దేవస్థానంలో ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. సాంప్రదాయబద్ధంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## 18వ రోజు వేసిన విజ్ఞాన శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు గల అద్దంకి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం 18వ రోజు శనివారం జరిగింది. గ్రంథ పాలకుడు సుగుణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో 16 మందిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. స్పోకె న్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీగా సాయి పబ్లిక్ స్కూల్ ఇంగ్లీష్ మీడి యం ప్రిన్సిపాల్ వీర్రాజు హాజరై విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించారు. ఈ కార్యక్రమమునకు బల్లికురవ విశ్రాంత లైబ్రేరియన్ అడ్డగడ రమేష్ బాబు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి, స్వీట్స్ పంచి పెట్టారు.

## ఘనంగా 41వ శ్రీ హనుమజ్జయంతి మహోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో స్వర్గీయ వనమా హనుమాన్ దాసు దంపతులచే ప్రతిష్టించబడిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 41వ జయంతి మహోత్సవాలు శనివారం ఘనంగాశ్రీ వెంకటేశ్వర భజన సమాజం ఆర్గనైజర్ ఆత్మూరి మురళి,సభ్యుల ఆధ్వర్యం లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉదయం గం 9లకు సహస్రనామాలతో స్వామివారికి ఆకు పూజ, అనంతరం భజన కార్యక్రమంనిర్వహించారు. హనుమజ్జ యంతి కార్యక్రమానికి శాశ్వత విరాళాలు ఇచ్చిన దాతల సహకారంతో జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి పూజ అనం తరం మధ్యాహ్నం 12 గంటలకు వాసవి దేవాలయాలలో సమారాధన కార్య క్రమం నిర్వహించడం జరిగింది.భజన సమాజం సభ్యులై న ఆత్మూరి మురళి సూర్యప్రకా శరావు(మురళి),ఆదిన వెంకట సుబ్బారావు,వేల్పూరి వెంకట్రావు,తలకోల నరసి ంహారావు, సారథి,మద్దుల నారాయణ మాస్టరు తదిత రులు జయంతి మహోత్సవ కార్యక్రమాలను పర్యవే క్షించారు.స్వామి వారి జయంతి మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొని ఉత్సవాల ను విజయవంతం చేశారు.అదేవిధంగా మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలు ఆయా కమిటీలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఐ లవ్ బాపట్ల ఐకాన్ చిహ్నం ముందు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మీడియా మిత్రుల సమక్షాన ఘనంగా జరిగింది. పూల మాలతో, దుశ్శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు పత్రికా సోదరులు. అనంతరం కేకు కోసి అందరూ శ్రీనివాసరావు నోరు తీపి చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సురేష్, చల్లా శీను, విన్నకోట శీను, జంగం దాసు, జోగి సువర్ణ, కలం రమేష్, తన్నీరు గోపయ్య, బుర్ర ఆంజనేయులు, సందీప్, రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు







- తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- పత్యేక సదుపాయాలు కల్పించిన అధికారులు

అద్దంకి, మేజర్ న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ సహాయ కమిషనర్ టి. సుభద్ర పర్యవేక్షణలో భక్తులకు అన్నిరకాల సదుపాయాలు కల్పించారు. వాతావరణంలో కొద్దిపాటి మార్పులు కారణంగా భక్తులు పోటెత్తారు. ట్రాక్టర్లు, ఎడ్లబండ్లపై మహిళా భక్తులు పెద్దఎత్తున ఆలయానికి వచ్చారు. రెండు రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలతో పాటు శనివారం ముగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయాన్నే స్వామి వారికి సుప్రభాతసేవ, బిందెతీర్థము, గోపూజ, నిత్యాభిషేకాలునిర్వహించారు. మంగళవాయిద్యాలతో ఆలయ ప్రదక్షిణ, పరివారదేవతలకు నారికేళఫల సమర్పణ, గణపతిపూజ, ఋత్విక్ వరుణ జరిపించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మూలవిరాట్ కు లక్ష నాగవల్లీదళార్చన జరిగింది. గుంటూరుకు చెందిన పాతూరి సీతాపతి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. యాగశాలలో నిత్య అనుష్టానము, మన్యసూక్తహవనము, పూర్ణాహుతి, వేదాశీ ర్వచనం జరిపించారు. వేదపండితులు వంగల హరిశంకరావధాని, ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ నేతృత్వంలో అర్చకులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, వేలమూరి శ్రీరామ్మూర్తి, అన్నవరపు సత్యనారాయణ, చంద్రశేఖర్,కోట గిరిధర్ కిషోర్, రామకృష్ణ తదితరులుల పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# మరలా అధికారం వైసీపీదే: మాతంగి రత్న కుమార్



కొల్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రం లో మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి మరల అధికారం చేపడుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మాతంగి రత్న కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ చేసిన పాలనలో ప్రతి కుటుంబానికి మంచి జరిగిందని ఆ మంచిని తిరిగి తీసుకురావాలనే ఆకాంక్షతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేశారని అన్నారు. మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి నందునే అత్యధిక పోలింగ్ శాతం నమోదయిందని మహిళా ఓటర్లు అందరూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కొమ్ముకాశారని ధీమా వ్యక్తం చేశారు. వేమూరు నియోజవర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా వరికూటి అశోక్ బాబు వచ్చిన అతి కొద్ది కాలంలో ప్రజలతో మమేకమైపోయారని నియోజకవర్గ ప్రజల మద్దతు పొందారని, పేదల వైపు నిలబడిన వరికూటి అశోక్ బాబు మంచి మెజార్టీతో గెలవనున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమం లో కనపర్తి మోహన్ రావు, అమీరీసెట్టి శ్రీధర్, తొడేటి రత్నాకర్ తదితరుల ఉన్నారు

# అద్దంకి గుండె చప్పుళ్ళు 'అద్దంకి కథలు'





అద్దంకి,మేజర్‌న్యూస్: చారిత్రక ఆనవాళ్ళను తనలో ఇముడ్చుకొని నాటికి నేటికి విరాజిల్లుతున్న పట్టణం అద్దంకి అని, అద్దంకి గుండె చప్పుళ్ళు "అద్దంకి కథలు" పుస్తకమని సభకు అధ్యక్షత వహించిన ఆర్.వి.రాఘవరావు అన్నారు. పుట్టంరాజుబుల్లెయ్య రామలక్ష్మమ్మల ట్రస్టుపక్షాన జరిగిన పుస్తకావిష్కరణ సభకు ఆర్.వి.రాఘవరావు అధ్యక్షత వహించారు. వామరాజు వెంకటేశ్వర రావు సభాహ్వానం చేశారు. నంబూరి బాలభార్గవి పాడిన ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమైంది.సభాప్రారంభకులు డి.వి.యం. సత్యనారాయణ మాట్లాడుతూ మదిమదిలో అద్దంకి ఉన్నదని,అద్దంకి వైభవానికి ముంజేతి అద్దం ఈ" అద్దంకి కథలు" పుస్తకమని శ్లాఘించారు. పుట్టంరాజు చక్రధర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య) మాట్లాడుతూ అద్దంకికి సంబంధించినంతవరకు ఈ పుస్తకం అపూర్వమైనదని యు, శ్రీరామచంద్ర మూర్తి ఈ పుస్తకాన్ని వ్రాయడం తో పాటు, మిగిలిన కవులను ఈ పుస్తకంలో భాగస్వామ్యులను చేయడం అభినందించతగ్గ విషయం అని అన్నారు.అద్దంకి గ్రామశిథిలాల వెనుక దాగిన ఎన్నో రహస్యాలను తెలుసుకోవడానికి చరిత్ర పుటలను త్రవ్వి అద్దంకి కథలు అనే పుస్తకాన్ని రూపకల్పన చేసిన పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి అభినందనీయుడు అని పుస్తకాన్ని సమీక్షించిన అన్నమనేని వెంకటరావు అన్నారు. ఈ పుస్తకం అద్దంకి కవుల రచనల సమాహారంమని,ఈ పుస్తకం అద్దంకిలో మరుగున పడిన మాణిక్యాలను, స్వాతంత్ర్యయోధుల ను వాగ్గేయకారులను, కవులను, కళాకారులను, మేటినటులను, పుణ్యక్షేత్రాలను, ప్రసిద్ధికెక్కిన మహనీయుల జీవితవిశేషాలను సాధికారికంగా, సప్రమాణంగా వివరిస్తుందని మరో సమీక్షకులు వారణాసి రఘురామశర్మ తెలిపారు.నేటి యువతరా నికి ఎంతో స్ఫూర్తి నిచ్చే కథల సంపుటే అద్దంకి కథలు అని వక్తలు గాడేపల్లి దివాకర దత్తు, లక్కరాజు చంద్రశేఖర్, జె.ప్రతాప్ ,కొండకావూరి కుమార్, చప్పిడివీరయ్య, నెమలిదిన్నె రమణారెడ్డి పేర్కొన్నారు. పుస్తకరచయిత పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తిని ,వారి ధర్మపత్ని శైలజను సాహితీ మిత్ర మండలి లక్కరాజు శ్రీనివాస రావు, చుండూరి మురళీసుధాకర రావు, వామ రాజు వేంకటేశ్వర రావు, అడుసుమల్లి అనంతకోటేశ్వరరావు, జి.హరనాథ్ బాబు, ప్రసాదు.కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు, చిన్నిమురళీకృష్ణ, కుందా సుబ్బారావు , వామరాజు వేంకటేశ్వర రావు, కుందా సుబ్బారావు, కోలలపూడి శ్రీనివాస రావు, కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు, కూరపాటి రామకోటేశ్వరరావు, ఓరుగంటి శ్రీనివాస రావు,అద్దంకి బ్రాహ్మణ సేవాసమితి బాధ్యులు జమ్మలమడక హనుమంతరావు,ఈదర శివ ప్రసాదు ,సృజనసంస్థ బాధ్యులు మలాది శ్రీనివాసరావు, సంకాబాబు, ప్రకాశంమిత్రమండలి బాధ్యులు, మహమ్మద్ రఫీ ఘనంగా సత్కరించారు.